
క్లుప్తంగా

మంగరాయుడికి వెన్న అలంకారం



ఆదోని అర్బన్: శ్రావణమాసం సందర్భంగా ఆదివారం స్థానిక మంగ రాయ కాల నీలో వెలిసిన శ్రీ మంగరాయ ఆంజనేయ స్వామిని వెన్నతో అలంక రించారు. ఆలయ మేనే జర్ కొప్రేష్ ఆధ్వర్యంలో భక్తుడు ప్రతాప్‌సింగ్ 8 కేజీల వెన్న అందజేశారు. ఈ మేరకు పూజారులు గురురాజ ఆచారి, అక్షయ్‌కుమార్‌లు స్వామి వారికి ఫల పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించి, వెన్నతో అలంకరించారు. అదేవిధంగా అలంకరణలో గోడంబి, బాదం లతో సుందరంగా అలంకరించారు.

ఘనంగా బి.పి.మండల్ జయంతి



బి.పి.మండల్ జయంతి వేడుకల్లో బీసీ ఫెడరేషన్ నాయకులు

ఆదోని టౌన్: ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బి.పి.మండల్ జయంతిని స్థానిక బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు పాల్గొని మాట్లా డారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవ సలహాదా రులు దేవిశెట్టి ప్రకాష్, ధణాపురం శేషన్న, తాలూకా గౌరవ సలహాదారులు బండారి రాజే శ్వరరావు, అడ్వకేట్ శివకుమార్‌స్వామి, పట్టణ గౌరవ సలహాదారులు యు.సోమశేఖర్, బి.మ ల్లేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఖోఖోలో బదినేహాల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

కౌతాళం: మండల పరిధిలోని బదినేహాల్ జెడ్పీ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు హెచ్ ఎం హరినాథ్‌రావు, వ్యాయమ ఉపా ధ్యాయుడు నర్సిములు తెలిపారు. ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కర్నూలు వారు ఈనెల 24న అవుట్ డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి బాల, బాలికల ఖోఖో పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో 16జట్లు పాల్గొనగా ఇం దులో బదినేహాల్ జిల్లా పరిషత్ కన్నడ పాఠ శాల విద్యార్థినులు విజేతలుగా నిలిచి బంగారు పతకం కై వసం చేసుకున్నారు. వీరు ఈనె ల29న క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా బహుమతి తీసుకుంటారని వారు తెలిపారు.

పందుల దొంగల నుంచి రక్షణ కల్పించాలి



డీఎస్పీ సోమన్నతో మాట్లాడుతున్న ఎరుకల రవికుమార్

ఆదోని అర్బన్: పట్టణంలో పందుల దొంగలు అధికమయ్యారని, అడ్డువచ్చిన వారి ప్రాణాలు తీస్తున్నారని, వారి నుంచి తమకు రక్షణ కల్పిం చాలని ఆదోని డివిజన్ ఎస్సీ విజిలెన్స్ కమిషన్ మెంబర్ ఎరుకల రవికుమార్ కోరారు. ఆదోని డీఎస్పీ సోమన్నను ఆదివారం ఎరుకల సంఘా నికి చెందిన పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దుశ్శాలువాలు, పూలమా లలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దొం గలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డీఎ స్పీకి విన్నవించారు. స్పందించిన డీఎస్పీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. బల్లేకల్ ఈరన్న, రామకృష్ణ, భీమ, సురేష్, రామన్న తదితరులు ఉన్నారు.

27న ఉచిత వైద్య శిబిరం

కోసిగి: మండల కేంద్రం కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో ఈనెల 27న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొల్మాన్‌పేటకు చెందిన రెవరెండ్ ఫాదర్ బాలయేసు లోకదళ్ తెలిపారు. కర్నూలు ఆర్ఆర్ హాస్పిటల్ డాక్టర్ బాలమద్దయ్య (జనరల్ సర్జన్), లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ రాహుల్, బ్రెయిన్ స్టెంట్ సర్జన్ అండ్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ రోహిత్, ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర రావు, డెంటల్ డాక్టర్ సుగుణలు వైద్య శిబిరంలో వైద్య పరీ క్షలు నిర్వహిస్తానర్నారు. ఉచిత ఎండోస్కోప్, న్యూరాలజీ, మెదడు, నడుము నొప్పులు, నరాల బలహీనత, పక్షపాతం, స్ట్రోక్, వణుకుడు రోగము, మూర్ఛవ్యాధి, ఎముకలు, వెన్నుపూసలతో పాటు తదితర ఇతర వ్యాధు లతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థోపెడిక్ సర్జరీలు ఉచితంగా చేయబడునని తెలిపారు.

మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలి



ప్రభుత్వ ఆస్పత్రుల్లో మహిళా డాక్టర్లకు ప్రత్యేకంగా రక్షణ కల్పించాలి. ముఖ్యంగా రాత్రివేళల్లో సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి. మరొకరిని సహాయకురాలిగా ఇవ్వాలి. ఇద్దరు ఉంటే సేఫ్టీగా ఉంటారు. డ్యూటీలు ముగించుకుని ఇళ్లకు వెళ్తారు. మహిళా డాక్టర్లు, సిబ్బందిపై జరుగు తున్న దాడులు, అత్యాచారాలు, హత్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. రోగులను చూసేందుకు వచ్చే వారిని రాత్రివేళల్లో ఆస్పత్రుల నుంచి పంపించి వేయాలి. మహిళా పేషెంట్ల వద్ద మహిళలే ఉండేలా చూడాలి.

– డాక్టర్ పద్మకుమార్, కంటి వైద్యనిపుణుడు, ఆదోని ప్రభుత్వ ఆస్పత్రి

వైద్యులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే





ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిని ఎంచుకున్న యువతిని అత్యంత పాశవికంగా హత్య చేయడం దుర్మార్గం. అన్ని ఆస్పత్రుల్లో పని చేస్తున్న వైద్యులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి. పట్టణం, నగరాల్లో పనిచేసే వైద్యులకే రక్షణ లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యుల పరిస్థితి ఏమిటి. మహిళా డాక్టర్లు ఆస్పత్రుల్లో విధులు నిర్వహించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. వైద్యులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

– డాక్టర్ కార్తీక్, పీహెచ్‌సీ, గోనెగండ్ల

మార్కెట్ యార్డులో దోపిడీ

- రైతులను నిలువునా దోచేస్తున్న కొందరు కమీషన్ ఏజెంట్లు
- తూకంలో మోసం.. ధరలో తేడా
- నిర్ణయించిన కూలి కన్నా ఎక్కువ వసూలు
- పట్టించుకోని యార్డు అధికారులు



ఆదోని మార్కెట్‌లో అమ్మకానికి వచ్చిన వేరుశనగ దిగుబడులు

ఆదోని అర్బన్: పగలనకా రాత్రనక కష్టపడి పం డిచిన దిగుబడులను విక్రయించేందుకు ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు తెస్తున్న రైతన్నలను కొందమంది కమీషన్ల ఏజెంట్లు దోపిడీ చేస్తున్నారు. ఆటో డ్రైవర్లకు అధిక మొత్తంలో కమీషన్ ఇచ్చి తమ వద్దకు తీసుకొచ్చేలా చూస్తున్నారు. తూకంలో మోసం, ధర తక్కువ చూపించడం, కూలీ డబ్బులు ఎక్కువ వేయడం, వ్యాపారస్తుడితో ధర తేడా పెట్టు కోవడం ఇలా.. వివిధ రకాలుగా రైతును నిలు వెత్తునా ముంచుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపి స్తున్నాయి.

కమీషన్ లేదంటూ ప్రచారం

ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు ఈ సీజన ల్‌లో ప్రతిరోజూ 20 వేల క్వింటాళ్ల పత్తి, వేరుశనగ కాయలు 20 వేల సంచులు అమ్మకానికి వస్తు న్నాయి. గ్రామాల్లో కమీషన్ ఏజెంట్లు వెళ్లి కమీషన్ తీసుకోమని, ఖాళీ సంచులకు బాడుగలేదని ప్రచారం చేస్తున్నారు. తీరా వెళ్లాక నానా రకాలుగా రైతులను మోసం చేస్తున్నారు. యార్డులో 450 మం ది కమీషన్ ఏజెంట్లు ఉన్నారు. అందులో దాదాపు 50 నుంచి 70 దాకా కమీషన్ ఏజెంట్లు రైతులకు మాయ మాటలు చెప్పి దోపిడీ చేస్తున్నారని, వారి వల్ల ఏజెం ట్లందరికీ చెడ్డపేరు వస్తుందని మిగతా ఏజెంట్లు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. అలాగే యార్డులో 335 గోడా న్‌లు, 250 మంది వ్యాపారులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు అధిక మొత్తంలో కమీషన్లు

ఆటో డ్రైవర్లు వారి స్వార్థం కోసం కమీషన్ వస్తుం దని ఆశించి రైతులను మభ్యపెట్టి రైతులను దుకా ణానికి దిగుబడులను వేసుకొస్తున్నారు. ఆటో డ్రైవర్లకు వేరుశనగకాయలు సంచికి దుకాణదారుడు రూ.20 నుంచి రూ.30 కమీషన్ ఇస్తాడు. అదే లూజు పత్తికి అయితే రూ.1000 నుంచి రూ.1500 వరకు మామూలు ఇస్తాడు. దీంతో డ్రైవర్లు అమా యకులైన రైతుల కడుపు కొడుతున్నారని పలువురు వ్యాపారులు, కమీషన్ ఏజెంట్ల దుకాణదారులు చెబుతున్నారు.

యార్డు అసిస్టెంట్లే అధికారులుగా చెలామణి

ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో అసిస్టెంట్‌లే అధికారులుగా చెలామణి అవుతున్నారు. ఏ ఒక్క పని కావాలన్నా ఆ ఇద్దరు యార్డు అసిస్టెంట్ల ద్వారానే కొనసాగుతాయని ఏజెంట్లు, వ్యాపారులు తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఇద్దరి వల్ల అధిక మొత్తంలో అధికారులకు సమకూరుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆ ఇద్దరు చెప్పినట్లే అధికారులు కూడా వింటున్నట్లు తెలు స్తోంది. ఈ దోపిడీ వ్యవహారం కూడా వారి కను సన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలున్నాయి.

దోపిడీ ఇలా..

వేరుశనగకాయలు తూకాలు వేసేటప్పుడు రైతును మభ్యపెడతారు. రైతుకు పని అప్పజెబుతారు. కాటా వేసేటప్పుడు వేరుశనగకాయలు కిందకు పడ్డాయి.. పరకతో ఒకచోటుకు చేర్చు అని కాటా వద్దకు రాకుండా హమాలీలు, దుకాణదారులు చెబు తారు. దీంతో కాటాలో 4 కేజీల నుంచి 8 కేజీల వరకు వేరుశనగకాయలను తూకంలో ఎక్కువ వేస్తారు. రైతులు వెళ్లిన తరువాత ఎక్కువగా వేసిన సంచుల్లోని కాయలను తీసివేస్తారు.

- టెండర్ ధర ప్రకటించిన తర్వాత రైతుకు టెండర్ ధర పట్టికను చూపరు. దాదాపు రూ.100 నుంచి రూ.200 వరకు క్వింటానికి ధర తగ్గించి నీ దిగుబడికి ఇంతే ధర పలికిందని చెబుతారు.
- ట్రాన్స్‌పోర్టు ఆటోల్లో లూజు పత్తిని తెచ్చిన ప్పుడు కమీషన్ ఏజెంట్లు ముందుగానే వ్యాపారస్తుడితో మాట్లాడుకొని దాదాపు క్విం టానికి రూ.100 వరకు ధర తేడా పెట్టుకుం టారు. అయితే రైతుకు అనుమానం రాకుండా రైతు సమక్షంలో బేరం ఆడి ధరను ప్రకటించి సదరు వ్యాపారి ఫ్యాక్టరీకి పంపుతారు. అనం తరం వ్యాపారితో తేడా డబ్బును తెచ్చుకుంటున్నారు.

కూలి డబ్బుల్లో మోసం

వేరుశనగకాయల కాటా కూలి రూ.10.50 ఉంది. ఇందులో రైతుకు రూ.5.25, వ్యాపారికి రూ.5.25 వేయాలనేది నిబంధన. అలా కాకుండా రైతుకే రూ.20 నుంచి రూ.30 సంచికి కాటా (తూకం) కూలి వేస్తున్నారు. అంతేకాకుండా వేరుశనగకాయల సంచులను దుకాణం వద్ద హమాలీలు దింపితే సం చికి రూ.3 కూలి ఉంది. అయితే రైతుకు రూ.10 నుంచి రూ.15 సంచికి వేస్తున్నారు. వేమన్‌కు సం చికి రూ.1.80 ఉండగా, రూ.5 నుంచి రూ.10 వసూలు చేస్తున్నారు. అలాగే శుభ్రత కూలి సంచికి రూ.1 ఉంటే దానికి రూ.5 వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వేరుశనగకా యలు సంచులు నింపిన తర్వాత అంగడి బాజు అని 2 కేజీల నుంచి 4 కేజీలు తీస్తున్నారు. అంతేగా కుండా హమాలీలు ఖుషీ పేరుతో 4 కేజీల నుంచి 8 కేజీలు, ఆడ కూలీలు అయితే 4 కేజీల నుంచి 6 కేజీల వరకు రైతును అడిగి మరీ దోపిడీ చేస్తున్నారు.

- పత్తి ఒక చెక్కు దింపితే రూ.13 వేయాల్సి ఉం డగా రైతుకు రూ.20 నుంచి రూ.30 వరకు, కాటా వేస్తే రూ.20.50 ఉండగా, రైతుకు మాత్రమే రూ.30 నుంచి రూ.50 వేస్తున్నారు. శుభ్రం చేయడానికి ఒక చెక్కుకు కూలి రూ.10, వేమన్‌కు రూ.10 వేస్తున్నారు. 200 కేజీల పైన తూకం వస్తే నిబంధనల ప్రకారం రూ.33 ఉం ది. అలాకాకుండా రూ.100 వేసి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం



రైతులకు అన్యాయం జరి గిందని తమ దృష్టికి వస్తే కమీషన్ ఏజెంట్లపై చర్యలు తీసుకుంటాం. రైతులకు అనుమానం వస్తే వెంటనే యార్డులోని అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రతిరోజూ సూపర్‌వైజర్లు, సిబ్బంది యార్డులో తిరుగుతున్నారు. తనిఖీలు కూడా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెడతాం.

– రామ్మోహన్‌రెడ్డి, యార్డు సెక్రటరీ

1న డిమాండ్స్ డే

కర్నూలు(సెంట్రల్): రైతుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన రైతాంగ డిమాండ్స్ డే నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, జిల్లా సమితి సభ్యుడు సురేంద్రయాదవ్ తెలిపారు. ఆదివారం సీఆర్ భవ న్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తోందన్నారు.

ముగిసిన బెనకాగురువుల ఆరాధనోత్సవాలు



బెనకాగురువుల విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న పీఠాధిపతులు

పెద్దకడబూరు : పెద్దకడబూరు సుక్షేత్రంలో వెలసిన శ్రీ బెనకాగురువుల 24వ ఆరాధనోత్సవాలు ఆది వారం ఘనంగా ముగిశాయి. ఉదయం 8.25 నుం చి 8.58గంటల వరకు సరియగు కన్యాలగ్న శుభపు ష్కరాంశము నందు శ్రీ గంజహళ్లి కృష్ణమూ ర్తిస్వామి, సుల్తానాపురం శ్రీ పంచాక్షరి తీర్థబ్రహ్మా న్మఠ శ్రీ శంభుసోమనాథ శివాచార్య మహాస్వామి వార్ల ఆధ్వర్యంలో శ్రీ బెనకాగురువుల శిలావిగ్రహ ప్రాణప్రతిష్ఠ గావించారు. అనంతరం విశిష్ట అభిషే కాలు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి గురుపూజ అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు. రాత్రి నిర్వహించిన భజన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. మూడు రోజుల పాటు ఆరాధనోత్సవాలు 5వ పీఠాధిప తులు మఠం రంగప్పస్వామి, మఠం శాంతమూర్తి స్వామి, మఠం బ్రహ్మేంద్రస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.

మురుగు కాలువకు రక్షణ గోడ నిర్మించాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌బాబు

ఆదోని రూరల్: పట్టణంలోని కొత్త బస్టాండు, డీఎస్పీ కార్యాలయం, క్రాంతినగర్, ఆర్ఆర్ లేబర్ కాలనీ వరకు మురుగు నీటి కాలువకు రక్షణ గోడ నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌బాబు, సీనియర్ నాయకులు కె.లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పట్ట ణంలోని చదువుల రామయ్యనగర్, శంకర్‌నగర్, పంజరాపురం, కల్లుబావి కాలనీల మీదుగా పోతున్న మురుగునీటి కాలువలకు రక్షణ గోడ నిర్మించకపోవడంతో ఆ కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కాలువలకు ఇరువైపులా గోడ నిర్మించాలన్నారు. చదువుల రామయ్యనగర్ కాలనీ ఏర్పడి 40 సంవత్సరాలు అయినప్పికీ ఆ కాలనీలో సీసీ రోడ్లు, మురుగుకా లువలు ఏర్పాటు చేయలేదని, మున్సిపల్ అధి కారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుదర్శ న్, వీరేష్, విజయ్, కొత్తూరు ఈరన్న, హను మప్ప, మహిళా సమాఖ్య నాయకులు మాణి క్యమ్మ, గుండమ్మ, లక్ష్మి, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నడ భాష తీయ్యదనాన్ని గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వక్త

ఆదోని సెంట్రల్: కన్నడ భాష తీయ్యదనాన్ని గుర్తిం చాలని కర్ణాటక విద్యావర్ధక సంఘం ధారవాడ ప్రధాన కార్యదర్శి శంకర్ అలగత్తి అన్నారు. ఆది వారం అఖిల భారత రాష్ట్ర కన్నడ ఆర్గనైజేషన్ 9వ కన్నడ మహామేళా ముగింపు కార్యక్రమం జరిగిం ది. ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రా లలో కన్నడ భాష మాట్లాడే వారు అత్యధికంగా కర్నూలు జిల్లాలోనే ఉన్నారన్నారు. కన్నడ భాష సంస్కృతి, సంప్రదాయాలను మరచి పోకూడదని, కన్నడ పాఠశాలలను కూడా అప్పట్లోనే ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఆ పాఠశా లలు ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉన్నాయ న్నారు. అయా పాఠశాలల్లో విద్య, ఉద్యగ సమస్య లపై దృష్టి సారించి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కన్నడ భష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చౌక మఠం పీఠా ధిపతి మర్రి రాచోటి స్వామి, కల్లు మఠం పీఠా ధిపతి గురుసిద్ధ దేవరు, కన్నడ భాష సంఘం సభ్యులు శరణ బసప్ప, సుగూరప్ప, కృష్ణమూర్తి, రాము, శివ రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవరగట్టులో ప్రత్యేక పూజలు

హొళగుంద: దేవరగట్టులో ఆదివారం శ్రావణమాసం మూడవ వారంలో భాగంగా మాళ మల్లేశ్వరస్వామి వారికి జలాభిషేకం సుప్రభావ, రుద్రాభిషేకం భండ రార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి, అర్చన తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు వీరభద్రగౌడ్, ఆలూరు సీఐ వెంకటనాయక్, హొళగుంద ఎస్ఐ బాల నరసింహులు దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఉరుకుందలో భక్తుల సందడి



పూజలందుకుంటున్న ఈరన్న స్వామి

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా నాల్గవ సోమవారం ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకోవడానికి ఆదివారం ఉదయం నుంచే భక్తులు తరలివచ్చారు. ఈ ఉత్సవాల్లో సోమవారాలకు ప్రత్యేక స్థానం ఉంది భక్తులు లక్షల్లో తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఇందులో భాగంగానే నాల్గవ సోమవారం స్వామి దర్శనార్థం భక్తులు ఆదివారం నుంచే తరలివ స్తుండడంతో క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోం ది. ఉదయం నుంచే భక్తులు క్యూలైన్‌లో నిలబడి స్వామిని దర్శించుకున్నారు. దేవాలయ అధికా రులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనంతో పాటు, శీఘ్ర దర్శనం, అతిశీఘ్ర దర్శనం, ఉచిత దర్శనం, విఐపీ దర్శన సౌకర్యం కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాత్రి కూడా దర్శనాలు ఉంటాయని ఆలయ డిప్యూటీ కమిష నర్ గురుప్రసాద్ తెలిపారు.



దాతలకు బాండ్ అందజేస్తున్న దృశ్యం

రాజగోపురానికి రూ.లక్ష విరాళం

ఉరుకందలో వెలసిన ఈరన్న స్వామి దేవాల యంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి ఆదివారం భక్తులు విరివిగా విరాళాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా వాస్తవ్యులు శ్రీదేవి, విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,001ను అందజేసినట్లు ఆలయ డిప్యూటి కమిషనర్ గురుప్రసాద్ తెలిపారు. దాత లకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలను, పూల మాల, స్వామి వారి శేష వస్త్రాలు, లడ్డూలను, బాండును, ఫోటోను అందజేశారు. కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలి మృతి



మృతురాలి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబలదిన్ని గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీమన్న భార్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గోవిందమ్మ(46) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదివారం కంబలదిన్ని వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మాట్లాడుతూ గోవిందమ్మ మృతి పార్టీకి తీరని లోటన్నారు. మృ తురాలి కుటుంబానికి అండగా ఉంటామని, తక్షణ సాయం కింద రూ. 10వేలు నగదును అం దజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెం ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పూజారి ఈరన్న, జాము మూకయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యూలైన్‌లో భక్తులు



రౌండ్ జాయింట్ వీల్



పర్వతం ఎక్కుదమా అంటున్న చిన్నారులు

పెద్దలు పూజల్లో.. పిల్లలు ఆటల్లో

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాలు జరుగుతున్నాయి. నెల రోజులపాటు సాగే ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారు. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక విజయవాడ వంటి ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలకు ఆడుకోవడానికి బ్రేక్‌డ్యాన్స్‌లతో పాటు వివిధ రకాల ఊయలలు ఏర్పాటు చేశారు. ట్రైన్, వీల్‌చైర్స్, జాయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్, షిప్పింగ్ బోట్స్‌లు, కార్ రేసింగ్ వంటి వాటిని ఇక్కడ ఏర్పాటు చేయ డంతో ఉరుకుందలోని బస్టాండు ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది. పెద్దలు పూజల్లో బిజీగా ఉండగా.. చిన్నారులు వీటిలో ఆడుకుంటూ ఉత్సాహం గా గడుపుతున్నారు.

– కౌతాళం



బ్రేక్ డ్యాన్స్‌లో చిన్నారులు



ఆకాశమే హద్దుగా జాయింట్ వీల్